క్లుప్తంగా

సంక్షేమ పాలనకే ప్రజలు మద్దతు పలకాలి

- సినీ హీరో సాయిరాంశంకర్ ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న హీరో సాయిరాంశంకర్

మాకవరపాలెం: సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలకాలని సినీ హీరో, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ సోదరుడు సాయిరాంశంకర్ కోరారు. ముషిడిపాలెం, బుచ్చన్నపాలెం, వీరపురాజుపేట గ్రామాల్లో సోమవారం రాత్రి ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు రుత్తల రాజబాబు(నాయుడు), మండల సేవాదళ్ అధ్యక్షుడు ఇటంశెట్టి శ్రీను, లగుడు సత్తిబాబులతో కలసి సాయిరాంశంకర్ ఇంటింటి ప్రచారం చేశారు. వచ్చే నెల 13న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలను పంపిణీ చేస్తూ, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని, నర్సీపట్నంలో ఎమ్మెల్యేగా ఉమాశంకర్‌గణేష్‌ను మరలా గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ, అభివృద్ధి పనుల వివరాలతో ముద్రించిన పత్రాలను పంపిణీ చేశారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ రమణ, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నూరు నాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచార వాహనాలతో ట్రాఫిక్

మాడుగుల రూరల్: టీడీపీ మాడుగుల నియోజకవర్గ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కారు. కె.జె.పురం జంక్షన్‌లో కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలుపై బండారు సంతకం పెట్టారు. ఆ సమయంలో కె.జె.పురం జంక్షన్ వద్ద ప్రధాన రహదారిపై పార్టీ ప్రచార వాహనాలు, ఆటోలను ఉంచడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికితోడు సోమవారం వారపు సంతకు వచ్చేవారంతా ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయారు. గంట సేపు ట్రాఫిక్ స్తంభించింది. కొద్ది సేపటి తర్వాత పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

అమ్మవారి పండగకు రాజకీయమా?

- అయ్యన్నపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే గణేష్



ఓటు వేయాలని మహిళను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే



గణేష్ మామయ్య విజయం నీదేనంటూ దీవిస్తున్న చిన్నారి

నర్సీపట్నం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. రోజురోజుకు ఆయనకు ప్రజల మద్దతు పెరుగుతోంది. సోమవారం మున్సిపాలిటీలోని 17, 18 వార్డుల్లో చింతకాయల సన్యాసిపాత్రుడుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల జనరంజక పాలనను వివరించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రస్తుత పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు.

అయ్యన్న కుటుంబాన్ని మరిడిమ్మ క్షమించదు

మరిడిమహాలక్ష్మి పండగను రాజకీయం చేస్తున్న అయ్యన్నపాత్రుడు కుటుంబాన్ని అమ్మవారు క్షమించదని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. చేతనైతే పండగ చేయండి.. చేతకాకపోతే వదిలేయండన్నారు. నర్సీపట్నం టౌన్‌కు సంబంధించిన పండగను రాజకీయ స్వప్రయోజనం కోసం నియోజకవర్గ స్థాయి సమస్యలా సృష్టించడం తగదన్నారు. అమ్మవారి నగలను చింతకాయల సన్యాసిపాత్రుడు నిజాయితీగా దేవదాయ శాఖ అధికారులకు అప్పగించారని, అయ్యన్నపాత్రుడు వద్ద రూ.6 లక్షల గురించి మాట్లాడకపోవటం విచిత్రంగా ఉందన్నారు. ఓట్ల కోసం అమ్మవారి పండగను రాజకీయం చేస్తున్న అయ్యన్నపాత్రుడు, కొడుకు విజయ్‌లను అమ్మవారు క్షమించిందన్నారు. రోజుకో ఆరోపణ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, జాతర నిర్వహించడం చేతకాకపోతే, అదే కుటుంబానికి చెందిన తమ పార్టీ నాయకుడు సన్యాసిపాత్రుడు సమక్షంలో నిర్వహిస్తామన్నారు. త్వరలోనే తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వార్డు ఇన్‌చార్జి గుడబండి నాగేశ్వరరావు, కౌన్సిలర్ శెట్టి విజయాంబ, డాక్టర్ లక్ష్మీకాంత్, శెట్టి మోహన్, గవిరెడ్డి స్వామినాయుడు, గవిరెడ్డి శ్రీనువాసరావు, సుర్ల నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, నాయకులు అల్లంపల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.

మనకి మేలు చేస్తున్న జగనన్నకే ఓటు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సతీమణి విజయలక్ష్మి



వడ్డాదిలో ధర్మశ్రీ సతీమణి విజయలక్ష్మి ప్రచారం

బుచ్చెయ్యపేట: మనకు, మన పిల్లలకు, రాష్ట్రానికి ఎంతో మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే మనమంతా ఓటు వేద్దామని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ సతీమణి విజయలక్ష్మి కోరారు. సోమవారం వడ్డాదిలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి ధర్మశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో మహిళలు, రైతులు, యువకులు, నిరుద్యోగులు ఎలా మోసపోయారో వివరించారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, ఎంపీటీసీలు కోరుకొండ లీలావతి రమణ, ఇంటి అప్పారావు, శంకర్రావు, బొబ్బరి ఈశ్వరరావు, సయ్యపురెడ్డి కొండబాబు, తెప్పల నాగేష్, అడపా సత్తిబాబు, బాలాజీ, ప్రసాద్, బైన గిరి, వెంకటస్వామి, పద్మ పాల్గొన్నారు.

బూడి ముత్యాలనాయుడు ఆస్తులు రూ.7.43 కోట్లు

తుమ్మపాల: డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు స్థిర, చరాస్తులు రూ.7,43,92,295 ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వీటిలో ముత్యాలనాయుడు పేరున రూ.1,96,43,683, ఆయన భార్య రమణమ్మ పేరుమీద రూ.1,07,48,612 స్థిరాస్తులున్నాయి. ఇద్దరి పేరున చరాస్తులు రూ.4,36,00,000 ఉన్నాయి. ఇద్దరి దగ్గర చెరో రూ.2 లక్షల నగదు ఉన్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు అప్పులు ముత్యాలనాయుడు పేరున రూ.1,00,03,308, రమణమ్మ పేరున రూ.77,15,763 లక్షలు ఉన్నట్లు తెలిపారు. మూడు కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

వ్యాన్ బోల్తాపడి యువకుడి మృతి



పవన్‌కుమార్ మృతదేహం

మాడుగుల రూరల్: కొండయ్యపాలెం వద్ద సోమవారం రోడ్డు ప్రమాదంలో పోతనపూడికి చెందిన వడ్డాది పవన్‌కుమార్(24) అనే యువకుడు మృతి చెందాడు. స్థానిక ఎస్‌ఐ పి.దామోదర్‌నాయుడు కథనం ప్రకారం వివరాలు... పోతనపూడిలో ఎం.వరహాలుబాబు టెంట్ హౌస్‌లో పవన్‌కుమార్ పనిచేస్తున్నాడు. రావికమతం మండలం పొన్నవోలులో ఆదివారం జరిగిన వివాహానికి టెంట్ హౌస్ నుంచి జనరేటర్, ఇతర సామగ్రిని తీసుకెళ్లారు. అక్కడ కార్యక్రమం పూర్తయిన తర్వాత సోమవారం ఉదయం సామగ్రి, లైటింగ్, జనరేటర్‌ను బొలేరో వాహనంలో పొన్నవోలు నుంచి పోతనపూడి తీసుకొస్తుండగా కొండయ్యపాలెం వద్ద వ్యాన్ అదుపుతప్పి పక్కనున్న పొలాల్లో బోల్తాపడింది. వాహనం వెనుక భాగంలో కూర్చున్న పవన్‌కుమార్ మీద వాహనం, వాహనంలోని ఉన్న జనరేటర్ పడ్డాయి. దీంతో తీవ్రంగా గాయపడిన ఆ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ దామోదర్ నాయుడు తెలిపారు. మృతదేహానికి అనకాపల్లి ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ ఆస్తులు రూ.4.88 కోట్లు

మాడుగుల: వైఎస్సార్ సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ సోమవారం నామినేషన్ వేశారు. తనకు స్థిర,చరాస్తులు రూ.4,88,78,000ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వీటిలో చరాస్తులు 1,88,78,000 కాగా, స్థిరాస్తులు 3,00,00,000. బ్యాంకు రుణాలు రూ.1,45,59,000 ఉన్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం తన వద్ద రూ.2లక్షలనగదు ఉన్నట్టు తెలిపారు. ఒక కారు, ఒక ద్విచక్రవాహనం ఉన్నట్టు పేర్కొన్నారు. భర్తపేరుపై రూ.23 లక్షల ఆస్తులున్నట్టు ఆమె తెలిపారు. అనురాధపై ఎటువంటి కేసులు లేవు.

ఉపాధి కూలీల సంక్షేమానికి కృషి చేస్తా

- వైఎస్సార్‌సీపీ హయాంలోనే అన్ని వర్గాలకు మేలు
- ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కరణం ధర్మశ్రీ



ప్రచారంలో ధర్మశ్రీతో పాల్గొన్న కార్యకర్తలు, ప్రజలు

చోడవరం: ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ మరింత జోష్‌ను పెంచారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆయన సోమవారం చోడవరం పట్టణంలో ద్వారకానగర్, కోఆపరేటివ్ కాలనీలో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లిన ఆయన సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజల కష్టాలను ఎరిగిన జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు, ప్రధానంగా చోడవరం పట్టణంలో మంచినీటికి సమస్య పరిష్కరించినట్లు ఆయన చెప్పారు. అనంతరం దామునాపల్లి, గంధవరం, ఎం.కొత్తపల్లి గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించారు. అక్కడ వేతనదారులకు గిట్టుబాటు వచ్చే విధంగా పనులు మరింత చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వేతనదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో కూలీలకు ఉపాధి దొరికిందని, మరలా సీఎంగా జగన్ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పరంగా ఎంతో మేలు చేసినట్లు తెలిపారు. రైతు కూలీల, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి తాను కృషి చేయనున్నట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అట్టహాసంగా ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ నామినేషన్



ఆర్వో కార్యాలయంలో నామినేషన్ వేసి బయటకు వస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ

మాడుగుల: వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈర్లె అనురాధ నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ఆమె మూడు సెట్లు ఆర్వో జి.వి. సత్యవాణికి అందజేశారు. అనురాధకు కొల్లి లక్ష్మి, గొల్లవిల్లి ప్రభావతి, రెడ్డి అరుణ బలపరిచారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే డమ్మీ అభ్యర్థిగా బూడి రమణమ్మ నామినేషన్ వేశారు. అంతకుముందు ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మను దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకుని అక్కడ నుంచి ఆర్వో కార్యాలయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో వెళ్లారు. పార్టీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు దేవరాపల్లి శ్రీనువాసరావు, రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ సంఘం డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభావతి, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీ పొలిమేర విజయలక్ష్మి, పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఎం. కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, పుట్టా మురళి, సయ్యపురెడ్డి సత్తిబాబు, ఎడ్ల హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

గణేష్ నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

నాతవరం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పెట్ల ఉమా శంకర్ గణేష్ మంగళవారం నామినేషను వేస్తున్నారని, నాయకులంతా తరలి రావాలని పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు తెలిపారు. నర్సీపట్నంలో ఉదయం 9.30 గంటలకు నామినేషన్ వేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలంతా బైక్‌లపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఉదయం 9 గంటలకు చేరుకోవాలన్నారు.

సీఎంగా మరలా జగనన్నే గెలవాలి

- నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ సతీమణి కళావతి
- జోగుంపేటలో ముమ్మర ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చి పేదలకు ఎంతో మేలు చేశారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సతీమణి కళావతి తెలిపారు. జోగుంపేటలో ఆమె సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతీ వీధి, ఇంటికి వెళ్లి సీఎం అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే గణేష్ నర్సీపట్నం నియోజకవర్గంలో పేదల సంక్షేమంలో నూరుశాతం న్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో పేదలంతా జగనన్న వైపు, పెత్తందారులు, దోపిడీదారులు మరోవైపు ఉన్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పేదలకు ఎటువంటి న్యాయం చేయలేదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గణేష్‌కు, ఎంపీగా బూడి ముత్యాలనాయుడుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోచల సుజాత, సర్పంచ్ జువ్వల లక్ష్మి, సీనియర్ నాయకులు చిటికెల వరహాలబాబు, జువ్వల దేముడు, లాలం స్వామినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు పాణీశాంతారామ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ జనసందోహంతో ఎంపీ అభ్యర్థి బూడి నామినేషన్

- బైక్ ర్యాలీగా తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- కిక్కిరిసిన రహదారులు
- హోరెత్తిన జై జగన్, జై బూడి నినాదాలు



తారువలో మర్లమాంబ వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు చేస్తున్న ఎంపీ అభ్యర్థి బూడి



మాడుగుల మండలం వీరనారాయణం నుంచి ఎంపీటీసీ దాడి మహేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



కె.కోటపాడు నుంచి ఎంపీపీ జగన్‌మోహన్ ఆధ్వర్యంలో..



చీడికాడ: బైకు ర్యాలీలో అప్పలరాజుపురం నేతలు

వరాపల్లి/కె.కోటపాడు/మాడుగుల/చీడికాడ: వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు సోమవారం నామినేషన్ వేసేందుకు భారీ జన సందోహం నడుమ అనకాపల్లి తరలివెళ్లారు. దేవరాపల్లి మండలంలోని స్వగ్రామం తారువ నుంచి పార్టీ శ్రేణులు చేపట్టిన భారీ బైక్ ర్యాలీతో బయలుదేరారు. ముందుగా గ్రామంలో ఆరాధ్య దైవం మర్లమాంబ వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు చేశారు. అక్కడి నుంచి నామినేషన్ వేసేందుకు పయనమయ్యారు. బైక్ ర్యాలీకి మాడుగుల నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వేలాదిగా నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో రహదారులన్నీ కిక్కిరిసాయి. మండుటెండను సైతం లెక్క చేయకుండా ఉరిమే ఉత్సాహంతో బైక్ ర్యాలీలో పాల్గొని జై జగన్, జైబూడి నినాదాలతో హోరెత్తించారు. వెరసి పండుగ వాతావరణంలో నామినేషన్ ఘట్టం అట్టహాసంగా జరిగింది. దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మీ, యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు పాల్గొన్నారు.

- మాడుగుల మండలంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావుల ఆధ్వర్యంలో 600 బైక్‌లపై నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు. వీరనారాయణం నుంచి ఎంపీటీసీ దాడి మహేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి విస్సారపు రామారావుల ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన కార్యకర్తలు పెంటకోట అంజీ, దాడి ప్రేమకుమార్, పీలా వెంకటరావు, ఎం. వెంకట కుమార్, పీలా భాస్కరరావు, మణికంఠ, దాడి అప్పారావు, భీశెట్టి ముత్యాలనాయుడులతో పాటు మరో 20 మంది బైక్‌లపై ర్యాలీగా వెళ్లి తమ మద్దతు పలికారు.
- చీడికాడ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు బైకులతో ర్యాలీగా బూడి వెంట అనకాపల్లి తరలివెళ్లారు. దీంతో గ్రామాల్లో సందడి నెలకొంది.
- కె.కోటపాడు మండలం నుంచి 500 బైక్‌లపై ర్యాలీగా వెళ్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు తమ సంఘీభావం తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాగ విజయలక్ష్మి, గొర్రుపోటు వెంకటరావు, బండారు ముత్యాలనాయుడు, చీపురుపల్లి అచ్చిబాబు, ఆదిరెడ్డి రామునాయుడు, బోశం కృష్ణారావు, ఆదిరెడ్డి వెంకటరావు, వంటాకు అప్పాజి పాల్గొన్నారు.

పార్లమెంట్‌కు ఐదుగురు, అసెంబ్లీ స్థానాలకు 12 మంది నామినేషన్లు

తుమ్మపాల: జిల్లాలో అనకాపల్లి లోక్‌సభ స్థానానికి ఐదుగురు, వివిధ అసెంబ్లీ స్థానాలకు 12 మంది అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. పార్లమెంట్ స్థానానికి వైఎస్సార్‌సీపీ నుంచి బూడి ముత్యాలనాయుడు మూడు సెట్లు, బీఎస్పీ నుంచి పలకా శ్రీరామమూర్తి, స్వతంత్ర అభ్యర్థులుగా వంకాయల రామచంద్రరావు, సిద్ధ లోవరాజు, ఎస్కే సఫీఉల్లా నామినేషన్లు వేసి అఫిడవిట్లు సమర్పించారు. చోడవరం అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ నుంచి కరణం ధర్మశ్రీ రెండు సెట్లు, మాడుగుల నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఈర్లె అనురాధ మూడు సెట్లు, బూడి రమణమ్మ, టీడీపీ నుంచి బండారు సత్యనారాయణమూర్తి, కాంగ్రెస్ నుంచి బొడ్డు బుచ్చిసత్యశ్రీనివాస్ రెండేసి సెట్లు, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా ఒమ్మి వెంకటయాదవ్, యలమంచిలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎరిపల్లి కాసులు, పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కంబాల జోగులు మూడు సెట్లు, టీడీపీ నుంచి వంగలపూడి అనిత, జయభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా దొరలపాటి నాగేశ్వరరావు రెండు సెట్లు, నర్సీపట్నం నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి చింత రాజేష్ రెండు సెట్ల నామినేషన్లను ఆయా రిటర్నింగ్ కేంద్రాల ఆర్వోలకు సమర్పించారు.

బండారుకు కారు లేదట

- అతని పేరు మీద రూ.21.26 కోట్ల స్థిర, చరాస్తులు
- సతీమణికి రూ.6.03 కోట్ల ఆస్తులు

విశాఖ సిటీ: మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా మాడుగుల టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి కారు లేదట. కానీ రూ.21.26 కోట్లు స్థిర, చరాస్తులు ఉన్నాయి. అతని సతీమణి మాధవీలత మరో రూ.6.03 కోట్లు ఆస్తులు కూడబెట్టారు. ఈ మేరకు బండారు సోమవారం సమర్పించిన నామినేషన్ అఫిడవిట్‌లో ఆస్తులు వివరాలను పొందుపర్చారు. రూ.కోట్లలో స్థిర, చరాస్తులు చూపించిన ప్పటికీ.. ఆదాయ పన్ను చెల్లించకపోవడం గమనార్హం. అలాగే బండారుపై ఆరు క్రిమినల్, ఒక సాధారణ కేసులు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

- బండారు చేతిలో కేవలం రూ.50 వేలు మాత్రమే నగదు ఉందట. అతనికి ఉన్న రెండు బ్యాంక్ ఖాతాల్లో రూ.3,69,818 నగదు డిపాజిట్లు ఉన్నాయి. అతని సతీమణి వద్ద కేవలం రూ.30 వేలు మాత్రమే ఉండగా.. ఎటువంటి బ్యాంక్ ఖాతాలు లేనట్లు చూపించడం గమనార్హం.
- బండారు పేరు మీద రూ.4 లక్షలు, అతని భార్యకు రూ.15 లక్షలు విలువైన రెండు ఇన్సూరెన్స్ పాలసీలు ఉన్నాయి.
- మాజీ మంత్రికి ఎటువంటి వాహనం లేనప్పటికీ.. అతని భార్యకు మాత్రం కేవలం రూ.లక్ష విలువ చేసే మహీంద్రా బొలేరో వాహనం ఉంది.
- బండారుకు రూ.1.2 లక్షలు విలువైన 20 గ్రాముల బంగారం ఉండగా.. అతని భార్యకు రూ.6 లక్షలు విలువ చేసే రూ.100 గ్రాముల బంగారం ఉంది.
- మొత్తంగా బండారు చరాస్తులు రూ.9.39,819, ఆయన భార్యకు రూ.22.3 లక్షలు చరాస్తులు ఉన్నాయి.

భారీగా భూములు..

- బండారు సత్యనారాయణ భారీగా భూములు కూడబెట్టారు.
- పరవాడలో 5.26 ఎకరాలు, ఇ–బోనంగిలో 1.8 ఎకరాలు, రావాడలో 19.42 ఎకరాలు, తాడిలో 5.62 ఎకరాలు, బోనంగిలో 9.09 ఎకరాలు, స్వయంభువరంలో 4.8 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. అలాగే ఆయన సతీమణికి కలపాకలో 85 సెంట్లు, తాడిలో 5.62 ఎకరాలు, బోనంగిలో 9.09 ఎకరాలు, నునపర్తిలో 2.76 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి.
- బండారుకు వ్యవసాయేతర, కమర్షియల్ ఆస్తులు లేవు. రెండు ఫ్లాట్లు ఉన్నాయి. అతని భార్యకు దేశపాత్రునిపాలెంలో 504 చదరపు గజాల వ్యవసాయేతర భూమి ఉంది.
- మొత్తంగా బండారుకు రూ.21,17,49,000, అతని భార్యకు రూ.5,81,67,000 స్థిరాస్తులు ఉన్నాయి.
- బండారు సత్యనారాయణమూర్తికి ఎటువంటి అప్పులు గానీ, రుణాలు గానీ లేవు.

నోటి దురదతో ఏడు కేసులు

- బండారు నోటి దురదతో ఆరు క్రిమినల్, ఒక సాధారణ కేసు నమోదయ్యాయి.
- ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని దూషించడం, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజాను పరుష పదజాలంతో విమర్శలు చేయడంతో రెండు కేసులు, పినగాడి గ్రామంలో ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను తొలగిస్తున్న సమయంలో తహసీల్దార్, వీఆర్వోలను అడ్డుకోవడం, సబ్బవరంలో జరిగిన బహిరంగ సభలో దళితులను దూషించడం, ఇలా కేసులు ఉన్నాయి.

అయ్యన్నకు ఓటమి తప్పదు

- సీహెచ్.సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం: ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతిలో అయ్యన్నపాత్రుడికి ఓటమి తప్పదని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మా అన్నదమ్ముల వల్ల అయ్యన్న గ్రాఫ్ పెరిగిందని, ఇప్పుడు కొడుకు విజయ్ వల్ల గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని చెప్పారు. విజయ్‌కు చేతనైతే నాతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. మే 13లోపు విజయ్ ఫ్యామిలీ చరిత్ర బయటపెడతానన్నారు. గణేష్ గెలుపే కోరుకుంటున్నానని, అయ్యన్నపాత్రుడు ఓడించడమే తన లక్ష్యమని చెప్పారు.

క్లుప్తంగా

కార్యదర్శిపై చర్యలకు నివేదిక


తామరం సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో చంద్రరావు

మాకవరపాలెం: విధులకు హాజరుకాని పంచాయతీ కార్యదర్శిపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్టు ఎంపీడీవో చంద్రరావు తెలిపారు. మండలంలోని తామరం, మాకవరపాలెం సచివాలయాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెండు సచివాలయాలకు కార్యదర్శి బాలదొర విధులకు హాజరు కాలేనట్టు గుర్తించారు. రికార్డులను పరిశీలించి, విధులకు హాజరైన ఇతర సిబ్బందితో మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ విధులకు హాజరుకాని కార్యదర్శికి జీతం ఎందుకు నిలుపుదల చేయకూడదనే విషయమై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. సకాలంలో విధులకు హాజరుకాని సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

వ్యర్థాల నుంచి భూమిని కాపాడుకోవాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

మాకవరపాలెం: భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మండలంలోని హెచ్ఎం కె.రాము అన్నారు. సోమవారం తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఎర్త్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మానవకారకాల కారణంగా భూమికి పొంచిఉన్న ముప్పును విద్యార్థులకు వివరించారు. ప్రధానంగా ప్లాస్టిక్, పాలిథిన్, ఎల్రక్టానిక్ వ్యర్థాల కారణంగా భూమి డంపింగ్ యార్డుగా మారిపోయిందన్నారు. భూమిని కాపాడుకునేందుకు నేటి తరం విద్యార్థులతోపాటు అందరిపైనా అందని కోరారు. అనంతరం ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు సంతోషి, లోవరాజు, నారాయణరావు పాల్గొన్నారు.

అడవి దున్న కళేబరానికి పోస్టుమార్టం

దేవరాపల్లి: రైవాడ జలాశయంలో పడి మృతి చెందిన అడవి దున్న కళేబరానికి సోమవారం పోస్టుమార్టం నిర్వహించారు. జలాశయంలో అడవి దున్న కళేబరాన్ని అరకు సబ్ డీఎఫ్‌వో ఉమామహేశ్వరి, జీనబాబు, చోడవరం రేంజర్లు దుర్గాప్రసాద్, రవివర్మ పరిశీలించారు. స్థానికులతో కలిసి అతికష్టం మీద బయటకు తీశారు. ఫారెస్టు అధికారుల సమక్షంలో దేవరాపల్లి మండల పశువైద్యాధికారి కె. మంజు షారాణి పోస్టుమార్టం నిర్వహించారు.

పదిలో ప్రభుత్వ పాఠశాలలదే హవా

- గతేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత శాతం
- సత్తా చాటిన కేజీబీవీలు
- కార్పొరేట్‌కు దీటుగా ఫలితాలు


కె.జె.పురంలో ఆళ్ల ఉదయశ్రీకు స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు శివకుమార్, ఉమా

మాకవరపాలెం: మండలంలో పదో తరగతి పరీక్షల్లో 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో పి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. మాకవరపాలెం, గిడుతూరు, జి.కోడూరు, బూరుగుపాలెం, వజ్రగడ ఉన్నత పాఠశాలలతోపాటు కేజీబీవీ నుంచి మొత్తం 561 విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారన్నారు. వీరిలో 398 మంది ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. గిడుతూరు విద్యార్థి బళ్ల దుర్గాకుమార్ 571 మార్కులు, జి.కోడూరు స్కూల్ నుంచి కన్నూరు శాంతి 565 మార్కులు, మాకవరపాలెం నుంచి లాలం కామేశ్వరి 557 మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎంఈవో, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రోలుగుంటలో 88 శాతం ఉత్తీర్ణత

రోలుగుంట: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో కేజీబీవీతో కలిపి తొమ్మిది పాఠశాలల నుంచి 343 మంది విద్యార్థులకుగాను 303 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 88 శాతం ఉత్తీర్ణత వచ్చింది. మండల టాపర్‌గా జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.హరీష్ 577 మార్కులు, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కేజీబీవీ విద్యార్థిని బీ హేమలతకు 568 మార్కులు, బీబీ పట్నం విద్యార్థిని కె.హేమలతకు 565 మార్కులు వచ్చాయి. కేజీబీవీ నుంచి 35 మందికి, కొవ్వూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 14 మందికి శతశాతం ఉత్తీర్ణత అయ్యారు. కుసుర్లపూడి 53 మందికి 50, కొమరవోలు 16 మందికి 14, కొంతలంలో 27 మందికి 25, రోలుగుంటలో 69 మందికి 66, బుచ్చింపేటలో 46 మందికి 35, బీబీ పట్నంలో 23 మందికి 15, జె.నాయుడుపాలెంలో 60 మందికి 49 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో జాను ప్రసాద్ తెలిపారు. శతశాతం ఫలితాలు సాధించిన పాఠశాలల హెచ్ఎంలను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.

దేవరాపల్లిలో 97.69 శాతం

దేవరాపల్లి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 97.69 శాతం ఉత్తీర్ణత సాధించారు. తొమ్మిది హైస్కూళ్లు, కేజీబీవీ, గురుకుల పాఠశాల ఉండగా, వీటిలో కాశీపురం, ఎ. కొత్తపల్లి, కలిగొట్ల, ఎం. అలమండ, ముషిడిపల్లి హైస్కూల్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణులయ్యారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 98.02 శాతం, డాక్టరు బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో 98.51 శాతం, కేజీబీవీలో 97.37, వేచలం హైస్కూల్‌లో 97.56 శాతం, తెనుగుపూడిలో 94.74 శాతం, పెదనందిపల్లిలో 83.33 శాతం ఉత్తీర్ణులయ్యారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి సిహెచ్. దుర్గా వంశీ(568) మండల టాపర్‌గా నిలిచారు. అదే పాఠశాలకు చెందిన ఎల్. శిరీషా(566), వై. ధనలక్ష్మి(564) ఆ తర్వాత స్థానాలలో నిలిచారు. వేచలం హైస్కూల్ విద్యార్థిని ఎస్. సౌజన్య(560), కె. తనుషా (543), కేజీబీవీ విద్యార్థిని జి. పూజిత(552) అత్యధిక మార్కులు సాధించారు. దేవరాపల్లి కైరోఙ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 98.21 శాతం ఉత్తీర్ణత సాధించగా, విద్యార్థి ఆర్. మనసీయ్ 588 మార్కులతో టాపర్‌గా నిలిచారు. తిమిరాం మదర్ థెరిసా స్కూల్ శాత శాతం ఉత్తీర్ణతతో టాపర్‌గా బి.మయున, వంటాకు నరేష్(576) నిలిచారు.

బుచ్చెయ్యపేటలో 87 శాతం ఉత్తీర్ణత

బుచ్చెయ్యపేట: మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 700 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 610 మంది పాసయ్యారని ఎంఈవో విశ్వేశ్వరరావు తెలిపారు. సీతయ్యపేట హైస్కూల్‌కు చెందిన అల్లు మౌనిక 569 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, ఇదే పాఠశాలకు చెందిన ఉప్పలి సోనియా 565, గొలజాన చైతన్య 563 మార్కులతో తర్వాత స్థానాల్లో నిలిచారు. వడ్డాది కేజీబీవీలో శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ 39 మంది విద్యార్థినులకుగాను మొత్తం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తెలిపారు. కేజీబీవీ టాపర్‌గా తలారి జయ నవ్య దుర్గ 545 మార్కులతో నిలిచింది. దిబ్బిడి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన గంటా శ్రీదేవి 562 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. గతేడాది కంటే ఈ ఏడాది మండలంలో తొమ్మిది ప్రభుత్వ హైస్కూళ్లలో ఉత్తీర్ణత శాతం పెరిగిందని ఏంఈవో తెలిపారు.

కె.కోటపాడులో 91.2 శాతం ఉత్తీర్ణత

కె.కోటపాడు: పది ఫలితాల్లో మండలంలో 91.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. 544 మందికి 496 మంది పాసయ్యారు. కొరువాడ హైస్కూల్ నుంచి 28 మందికి 26 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో పాఠశాల టాపర్‌గా 531 మార్కులతో జి.వెంకట శ్రీతేజ నిలిచాడు. పాతవలస హైస్కూల్ నుంచి 35 మందికి 31 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బి.అవినాష్ 561 మార్కులు సాధించాడు. ఎ.కోడూరు హైస్కూల్‌లో 105 మందికి 96 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 530 మార్కులతో తనయ్‌కుమార్ టాపర్‌గా నిలిచాడు. కె.కోటపాడు హైస్కూల్‌కు చెందిన 98 మందికి 89 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 542 మార్కులతో నీరజ టాపర్‌గా నిలిచింది. చౌడువాడ హైస్కూల్‌లో 151 మందికి 131 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో పి.లోష్ణవి 570 మార్కులతో మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్‌గా నిలిచింది. కేజీబీవీకి చెందిన 39 మందికి 39 మంది ఉత్తీర్ణత సాధించగా పాఠశాల టాపర్‌గా 540 మార్కులతో అంజలి నిలిచింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈవోలు సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఈర్లి అప్పారావు, కె.కామేశ్వరరావు, పద్మావతి, బి.చిన్నమ్మలు, కుమలాకుమారి అభినందించారు. కె.కోటపాడుకు చెందిన వేణు విద్యానికేతన్‌కు చెందిన 41 మంది విద్యార్థుల్లో 40 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 588 మార్కులతో మండల టాపర్‌గా పొనగంటి యామిని నిలిచింది. ప్రిన్సిపాల్ బి.వి.ఎ స్.వేణు అభినందించారు.

నర్సీపట్నంలో 95 శాతం..

నర్సీపట్నం: మండలంలో 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో సిహెచ్.తలుపులు తెలిపారు. ఈ ఏడాది పరీక్షలకు 1,566 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1503 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. పట్టణంలోని శ్రీవిద్యాంజలి స్కూల్ విద్యార్థి కోనా భవితేష్ 594 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. వేములపూడి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని వి.వైశాలిదేవి 587 మార్కులు సాధించి మండలంలో ప్రభుత్వ పాఠశాలల టాపర్‌గా నిలిచింది.

ఎంజేపీ గురుకులం..

ఎంజేపీ బీసీ బాలుర గురుకుల పాఠశాల నుంచి పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డి తెలిపారు. ఆర్.నిఖిల్ 578 మార్కులు సాధించాడు. 33 మంది విద్యార్థులకుగాను 21 మంది 500పైగా మార్కులు సాధించారన్నారు.

ఏపీ మోడల్ స్కూల్..

వేములపూడి ఏపీ మోడల్ స్కూల్‌లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించామని ప్రిన్సిపాల్ కె.ఎస్.డి.సంధ్య తెలిపారు. 94 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 93 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. 90 మంది ప్రథమ స్థానంలో పాసయ్యారన్నారు. వి.వైశాలిదేవి 587, కె.లీలావర్షిని 586, సిహెచ్. దుర్గా నాగమణి 584 మార్కులు సాధించారని తెలిపారు.

రావికమతంలో 83.06 శాతం

రావికమతం: మండలంలోని పదో తరగతి ఫలితాల్లో 83.06 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా ఈ ఏడాది 862 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 716 మంది పాసయ్యారు. మరుపాక మోడల్ స్కూల్‌లో 94 మంది విద్యార్థులకు గానూ 94 మంది పాసై శతశాతం ఫలితాలు సాధించారు. బి.అమృత 584 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. పలు హైస్కూల్‌లలో చదివిన ఆర్.సాయి చరిస్మా 585, వై మోదన్ - 575, సత్య స్వరూప్- 573, జ్ఞానేశ్వరరావు - 572, కె.లోకేశ్వరికి -570, వి.స్వాతి దుర్గ -570, బషీర్ బీబీ -562, రావికమతం హైస్కూల్ విద్యార్థినులు జి.సుజనశ్రీ -568, బాలాశ్రీ -564, దీక్షిత -555, హర్షిని -565, అయితి నేహా- 524, ఎస్.హేమలత -527, ఎల్.భారతి -550 మార్కులు సాధించారు.

చీడికాడ: మండలంలోని 11 ఉన్నత పాఠశాలల నుంచి 458 మంది విద్యార్థులకుగాను 422 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్‌గా ఖండివరం ఉన్నత పాఠశాలకు విద్యార్థి ఎ.భానుసంపత్ 571 మార్కులతో, బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకులం విద్యార్థి జె.చరని నిలిచారు. శతశాతం మూడు పాఠశాలలు సాధించాయి.

మాడుగుల మండలంలో 89 శాతం ఉత్తీర్ణత

మాడుగుల/రూరల్: మండలంలో 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. 16 పాఠశాలల నుంచి 751 మందికిగాను 670 మంది పాసయ్యారని ఎంఈవోలు బి. దేముడమ్మ, పాండురంగారావు తెలిపారు. స్థానిక కేజీబీవీలో 40 మంది విద్యార్థినులకుగాను 39 మంది ఉత్తీర్ణత సాధించారు. బి. జ్యోతి 559 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. 18 మంది 500 దాటి మార్కులు సాధించారు. 37 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని ఎస్వో విజయ తెలిపారు. కె.జె.పురం జెడ్పీ హైస్కూలు విద్యార్థిని ఆళ్ల ఉదయశ్రీ 583 మార్కులుతో నియోజకవర్గ టాపర్‌గా నిలిచింది. ఇక్కడ 63 మందికిగాను 61 మంది విద్యార్థులు సాధించారని హెచ్ఎం వి. దాసు తెలిపారు. బుద్దా పరిమళకు 571 మార్కులు వచ్చాయి. వీరిని తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ వారు అభినందించారు. కింతలి జెడ్పీ హైస్కూలు నుంచి 73 మందికి 51 మంది, ఒమ్మలి నుంచి 60 మందికి 50, తాటిపర్తి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 69 మందికి 69 మంది, మాడుగుల బాలికల పాఠశాల 26 మందికి 24 మంది, మాడుగుల బాలురు పాఠశాల నుంచి 64 మందికి 61 మంది, ఎం. కోడూరు నుంచి 66 మందికి 50, జి. అగ్రహారం నుంచి 20 మందికి 20, వీరనారాయణం నుంచి 91 మందికి 86, గాదిరాయి నుంచి 29 మందికి 24 మంది పాసయ్యారు. మాడుగుల విజ్ఞాన ఇంగ్లిష్ మీడియంలో 12 మందికి 12 మంది, నర్సయ్యపేట గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర పాఠశాల నుంచి 21 మందికి 19 మంది, మాడుగుల ఆర్సీఎం(ప్రభుత్వ ఎయిడెడ్) 37 మందికి, 37 మంది ఉత్తీర్ణత అయ్యారు. మాడుగుల సెయింట్ ఆన్స్ ఇంగ్లిషు మీడియం స్కూలులో 29 మందికి 29 మంది, మాడుగుల శివయ్య ఇంగ్లిషు మీడియంలో 37 మందికి 37 మంది పాసయ్యారు.

నాతవరం: మండలంలో పదో తరగతి ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. నాతవరం హైస్కూల్ విద్యార్థి గొంప రోహితి 567 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. డి.యర్రవరం విద్యార్థిని యామని 555 మార్కులు, నాతవరం హైస్కూల్‌కు చెందిన యశ్వంత్ 554, కేజీబీవీ విద్యార్థిని వి.మౌనిక 552 మార్కులతో తర్వాత స్థానాల్లో నిలిచారు. యం.బి.పట్నం, గునుపూడి, నాతవరం, తాండవ, మన్యపురట్ల, డి.యర్రవరం, చమ్మచింత, రామన్నపాలెం హైస్కూళ్ల నుంచి 493 మంది పరీక్షలకు హాజరు కాగా 456 మంది ఉత్తీర్ణత సాధించారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈవోలు తాడి అమృత్‌కుమార్, కామిరెడ్డి వరహాల బాబు, హెచ్ఎంలు అభినందించారు.


కోనా భవితేష్ (594)


ఆర్.నిఖిల్ (578)


అల్లు మౌనిక


గంటా శ్రీదేవి


జయ నవ్య దుర్గ


అమృత(584)


గొంప రోహితీ (567)


దుర్గాకుమార్(571)


కె.హరీష్(577)


బి.హేమలత (568)


సిహెచ్. దుర్గావంశీ (568)


ఎల్. శిరీషా(566)


వై. ధనలక్ష్మి(564)


జి. పూజిత (552)


లోష్ణవి


-బి.అవినాష్


అంజలి

వేడుకగా పైడితల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవం

కె.కోటపాడు: సింగన్నదొరపాలెం శివారు రామచంద్రపురంలో నూతనంగా నిర్మించిన పైడితల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. దూర్వాసుల రామశాస్త్రి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ ఈ కార్యక్రమం జరిగింది. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేపట్టారు. అనంతరం గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రొంగలి వెంకటరమణ, రొంగలి సూర్యనారాయణ, అక్కునాయుడు, కన్నబాబు(డ్రైవర్) తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.


పైడితల్లమ్మను దర్శించుకుంటున్న రమణ, తదితరులు

చమ్మచింత పాఠశాలకు ప్రింటరు వితరణ

నాతవరం: చమ్మచింత ఎంపీపీ స్కూల్‌కు శ్రేయోభిలాషి ఫౌండేషన్ ప్రతినిధులు ప్రింటరు వితరణగా అందజేశారు. ఇటీవల పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశంలో ప్రింటర్ విషయంపై చర్చించారు. ఫౌండేషన్ నిర్వాహకుడు నానాజీ దృష్టికి తీసుకెళ్లగా ప్రింటరు సమకూర్చి హెచ్ఎం వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ పోతురాజులకు అందజేశారు. అనంతరం నానాజీని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.


పాఠశాలకు ప్రింటరు అందిస్తున్న నానాజీ